
బీజేపీ కండువాలు కప్పుతున్న పార్టీ సీనియర్ నేత కూన శ్రీనివాస్‌గౌడ్


బీజేపీలో చేరిన సాయిబాబానగర్, భగత్‌సింగ్‌నగర్, రాళ్లకంచె వాసులతో కూన


బీజేపీలో చేరిన నిజాంపేట్ కౌసల్యకాలనీ బీఆర్ఎస్ నేతలతో శ్రీశైలంగౌడ్

బీజేపీకి మద్దతిచ్చి గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలగౌడ్
- బీజేపీలోకి చేరిన నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు
- పార్టీ విజయానికి సమష్టిగా పని చేయాలని చేరిన వారికి సూచన
- అధికారంలోకి రాగానే పలు పదవుల్లో యువతకు ప్రాధాన్యం

కుత్బుల్లాపూర్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనంతో బీఆర్ఎస్ ప్రభుత్వం తుడిచి పెట్టుకుపోవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలగౌడ్ అన్నారు. శనివారం దూలపల్లి ప్రశాంత్‌నగర్‌లోని ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ వర్క్స్ కంపెనీలో పలు కంపెనీల యాజమాన్యాలు, స్థానికులతో శ్రీశైలంగౌడ్ సమావేశమయ్యారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీజేపీకి మద్దతిచ్చి తనను గెలిపించాలని కోరారు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, లక్ష్మీపతిరాజు, సత్యనారాయణ రాజు, గణపతి రాజు, శ్రీనివాస్ రాజు, ఏడుకొండలు, రాజేష్ శర్మ, రాఘవేంద్ర చౌదరి, శ్రీనివాస్, కుంచె కృష్ణ మూర్తి, జోగు రాజు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూనతోనే సాధ్యం

గాజులరామారం డివిజన్ శ్రీరామ్‌నగర్–ఏకు చెందిన ప్రశాంత్ తన అనుచరులతో కలిసి డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి గుమస్తా మధుసూదన్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డిలు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కూన శ్రీశైలగౌడ్‌తోనే సాధ్యమని, ఆయన్ని గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. అంతయ్య, చంద్రప్రకాష్, అనిల్, రోహిత్, సాయినాథ్, చంద్రశేఖర్, ప్రశాంత్, భరత్, గణేష్, దినేష్, అరవింద్, నరేష్, యాదగిరి తదితరులు పార్టీలో చేరారు.

బీజేపీలోకి పలు కాలనీల యువకులు...

◆ సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్, భగత్ సింగ్‌నగర్, రాళ్ల కంచకు చెందిన యువకులు బీజేపీ సీనియర్ నాయకుడు కుమ్మరి శంకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అదే విధంగా రామిరెడ్డినగర్, అపురూప కాలనీల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎల్వీ రమణ, హరిల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ వారికి కండువాలు కప్పి స్వాగతం


దూలపల్లిలో పరిశ్రమల యాజమాన్యాలు, స్థానికులతో మాట్లాడుతున్న కూన శ్రీశైలంగౌడ్

పలికారు. సింగమ్మ, బాలాజీ, పూర్ణ, మాలి, రాజు, రాజేష్, సత్తి, మనీ, పవన్, రామ్, ఠాకూర్, శివ, భాను, ప్రకాష్ రేహాన్, ఓబుల్ రెడ్డి, మహేష్, భాను, మధు, శ్రీజన్, సాయి, విశ్వ, రోహిత్, అభి, పునీత్, కమల్, శశి తదితరులు పార్టీలో చేరారు.

కమలం గూటికి బీఆర్ఎస్ నాయకులు

◆ గాజులరామారం డివిజన్ బీజేపీ ఇన్‌చార్జ్ దుగ్యాల ప్రసాద్ ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డినగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలంగౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. నిజాంపేట్ కార్పొరేషన్ కౌసల్య కాలనీ నుంచి యువకులు నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి గొల్లకృష్ణ, నాయకుడు కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో బీజేపీల చేరారు.

యువతకే అధిక ప్రాధాన్యం: కూన

◆ ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... బీజేపీలో యువతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పలు పదవుల్లో యువతకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. జ్యోతి దాస్, అరవింద్, పీతంబరు, కిరణ్, గోవిందు, తారా పండ, రాజేష్, గణేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణ, రాధా కృష్ణ, రమేష్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులు పార్టీలో చేరారు.

బీజేపీ విజయంలో భాగస్వాములు కావాలి

◆ జీడిమెట్ల డివిజన్ యువజన విభాగం బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్యామ్ కిరణ్ డ్డి తన అనుచరులతో కలసి మహిళ మోర్చా అసెంబ్లీ కోకన్వీనర్ అలివేలు ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా కూన శ్రీశైలంగౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ విజయంలో భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరారు. ప్రదీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అర్జున్, దేవేందర్, శివ తదితరులు పార్టీలో చేరారు.

మూడో రోజు ఏడు నామినేషన్లు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



సాక్షి, మేడ్చల్ జిల్లా: అసెంబ్లీ శాసనసభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు సంబంధించి మూడో రోజైన సోమవారం మేడ్చల్ జిల్లాలో మొత్తం ఏడు నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో నామినేషన్ చొప్పున రెండు, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మూడు, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు నామినేషన్లు సంబంధిత ఆర్వోలు స్వీకరించారని పేర్కొన్నారు.

ఎన్నికల కమిషన్ సూచనలు పాటిస్తున్నాం

ఎన్నికల కమిషన్ సూచనలు పాటిస్తున్నామని, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర విషయాలపై చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి పి.గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఎన్నికల నోడల్ అధికారులు శ్రీనివాసమూర్తి, నర్సింహ, కృష్ణారెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వ్యయ నియంత్రణ బృందానికి నేతృత్వం వహిస్తున్న డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఎస్‌హెచ్ అజయ్ బదూ, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌తో ఆయన మాట్లాడారు.

జంగ్ 2023 తెలంగాణ

స్వతంత్ర అభ్యర్థి నామినేషన్

కుత్బుల్లాపూర్: నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నాలుగు రోజులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీచేసేందుకు ఓ స్వతంత్ర అభ్యర్థి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన దొంతుల భిక్షపతి స్వతంత్ర అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు. వచ్చే రెండు మూడు రోజుల్లో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.



స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న దొంతుల భిక్షపతి

సర్వర్ డౌన్.. భారీ క్యూలైన్



జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లోని మీసేవా కేంద్రం జనాలతో కిటకిటలాడుతోంది. ఆధార్ అప్‌డేషన్, ఇతర సేవల నిమిత్తం పెద్ద సంఖ్యలో జనం వస్తుండటంతో ప్రతినిత్యం భారీ క్యూలైన్‌లు దర్శనమిస్తున్నాయి. మీసేవా కేంద్రంలో సేవలు అందించేందుకు తగిన సిబ్బంది లేకపోవడంతో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఒక్కోసారి సర్వర్ డౌన్ కావడంతో క్యూలైన్లలో నిలుచోలేకపోతున్నామని వృద్ధులు, మహిళలు ఆరోపిస్తున్నారు.

– జగద్గిరిగుట్ట

భాగ్యనగరానికి అయోధ్య రామయ్య అక్షతలు

నిజాంపేట్: అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిర ప్రాణప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా సోమవారం భాగ్యనగరానికి చేరుకున్న అయోధ్య శ్రీరామ అక్షతలకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అందించిన అక్షతలను విశ్వ హిందూ పరిషత్ అధికార ప్రతినిధి శశిధర్ భాగ్యనగరానికి తీసుకొచ్చారు. ఎయిర్ పోర్ట్‌లో స్వామీజీలు పూజలు జరిపిన అనంతరం కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు ఆధ్వర్యంలో ప్రగతినగర్‌కు చెందిన వెంకటేశ్, సాయి, రవీందర్, సత్య, ధరుణ్ తదితరులు తరలి వెళ్లారు. అల్లూరి సీతారామ రాజు విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా అల్లూరికి జోహార్లు అర్పించిన అనంతరం శంషాబాద్‌కు బయల్దేరి వెళ్లారు.


శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో వీహెచ్‌పీ అధికార ప్రతినిధి శశిధర్‌కు స్వాగతం పలుకుతున్న హిందూ సంఘాల ప్రతినిధులు

ఎన్ఎస్‌యూఐ అభ్యర్థులు వీరే..

హెచ్‌సీయూ విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ ఒంటరి పోరు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని విద్యార్థి సంఘం 2023–24 ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు ఎన్ఎస్‌యూఐ హెచ్‌సీయూ ఎన్నికల ఇన్‌చార్జీలు రచనారెడ్డి, సీఎం సునీల్ కుమార్ సోమవారం తెలిపారు. ఎన్ఎస్‌యూఐ జాతీయ కోఆర్డినేటర్ దాసరిరాజు అజయ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకటనర్సింగ్‌రావు, రాష్ట్ర ఇన్‌చార్జీ అక్షయ్‌లక్రాతో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నామని వారు ప్రకటించారు. ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం నుంచి అధ్యక్ష పదవికి అమల్‌జోష్ ఫిలిప్, ఉపాధ్యక్షుడుగా ముకుంద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్‌యాదవ్, జాయింట్ సెక్రటరీగా చందన్‌దావర్, కల్చరల్ సెక్రటరీగా శ్రీద, క్రీడల కార్యదర్శిగా మహ్మద్ నద్రన్‌వి పోటీ చేస్తారని వారు ప్రకటించారు.

'ఐఎస్‌బీ' రోబోటిక్స్ స్టార్టప్‌కు చేయూత

ముందుకొచ్చిన మురుగప్ప గ్రూప్ సీడ్ ఫండ్

రాయదుర్గం: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) మెంటర్‌గా ఉండే రోబోటిక్స్ స్టార్టప్‌నకు చేయూత ఇచ్చేందుకు మురుగప్ప గ్రూప్ అనుబంధ సంస్థ నుంచి నిధులు కేటాయించనున్నారు. గచ్చిబౌలిలోని ఐఎస్‌బీలో వ్యవసాయ రోబోటిక్స్ స్టార్టప్ ఎక్స్‌మిషన్స్, కోరమండల్ ఇంటర్నేషనల్ నుంచి సీడ్ ఫండింగ్ అందించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఐ వెంచర్–ఐఎస్‌బీ డైరెక్టర్ సౌమ్యకుమార్ మాట్లాడుతూ ఎక్స్‌మిషన్స్ స్టార్టప్‌నకు సీడ్ ఫండింగ్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎక్స్‌మిషన్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ తివిక్రమ్ కుమార్ డోగ్గా మాట్లాడుతూ వ్యవసాయంతో ఆటోమేషన్‌ను అనుసంధానం చేస్తున్నామన్నారు. ఇది నేటి, రేపటి రైతులకు సౌకర్యవంతంగా, లాభదాయకంగా ఉంటుందన్నారు.


ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతు తెలుపుతున్న శ్రీ ఛత్రపతి శివాజీ మరాఠా సంఘం సభ్యులు


ఎమ్మెల్యే వివేకానంద్‌కు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న శ్రీనివాస్‌నగర్ మున్నూరు కాపు సంఘం సభ్యులు

పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారు

ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్

కుత్బుల్లాపూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు పలువురు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సోమవారం సుభాష్‌నగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ బిజ్జిలి సాంబయ్య తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే తలమానికంగా మారిందన్నారు. పార్టీలో చేరుతున్న వారికి రాబోయే రోజుల్లో తగిన గుర్తింపు ఇస్తామని తెలిపారు. బిజ్జిలి నరసింహ, బిజ్జిలీ శ్రీకాంత్, కమదుల శ్రీనివాస్, కమదుల యువరాజ్, పొగడ్డి వాసు తదితరులు పార్టీలో చేరగా బీఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయి, ఏసు, బలరామ్ రెడ్డి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా మరాఠా సంఘం ఏకగ్రీవ తీర్మానం..

◆ జగద్గిరిగుట్ట డివిజన్‌లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యావంతుడు, మృదుస్వభావి అయిన వివేకానంద్‌ను గెలిపించాలని కోరగా మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు. మహారాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శంకర్ రావు దొండ్గే, ప్రకాష్ పాటిల్, చరణ్, విఠల్ రావు, కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, సీనియర్ నాయకులు కృష్ణగౌడ్, సయ్యద్ రషీద్, వేణు యాదవ్, ప్రకాష్‌గౌడ్, ప్రవీణ్ గుప్తా తదితరులు ఉన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన బిజ్జిలి సాంబయ్యకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

బీఆర్ఎస్‌లోకి గణేష్‌నగర్ యూత్ యువజన నాయకులు

◆ కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గణేష్‌నగర్ యూత్ యువజన నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సంతోష్ కుమార్, శివ సాయికుమార్, వరుణ్ తేజ, యశ్వంత్ కుమార్, అభిరామ్, రాఘవేంద్ర, మహేష్, చెన్నకేశవ, వెంకటేశం తదితరులు పార్టీలో చేరగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సత్తి రెడ్డి, వనం శ్రీనివాస్, గణేష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరసింహరెడ్డి, వార్డ్ మెంబర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏకగ్రీవ తీర్మానం...

◆ చింతల్ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొనగా ఆయనికి హ్యాట్రిక్ విజయం సాధించి పెడతామని చింతల్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం.ఎస్. వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, పితాని యజ్ఞకుమారి, చింతల్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇల్లా గణేష్, సలహాదారులు రాయుడు విజయ ప్రసాద్, గుబ్బల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు బొంతు వెంకటేశ్వరరావు, గోపాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దానబోయిన శివశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగ హరికృష్ణ, దునబోయిన రవికుమార్ లు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం..

◆ జగద్గిరిగుట్ట డివిజన్‌లోని తెలంగాణ మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద్‌ను బలపరుస్తూ తెలంగాణ మున్నూరు కాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం శ్రీనివాస్ నగర్ శాఖ అధ్యక్షుడు నాగు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఆవుల నర్సయ్య, ఉపాధ్యక్షులు మునిగడప భాస్కర్, గోనె సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆవుల కృష్ణ, సహ కార్యదర్శులు ఆకుల రాజేందర్, ఆవుల నరేందర్, కోశాధికారి శ్రీరాముల రమేష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్


గణేశ్‌నగర్‌లో మహిళలకు బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిజాంపేట్: విద్యుత్ ఫీడర్ లైన్ల నిర్వహణ నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని బౌరంపేట్ ఏఈ సాయికిరణ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బాలాజీ వెంచర్, ఆంధ్రబ్యాంక్ వెనుక గల్లీ, డ్రీమ్ వ్యాలీ కాలనీ, ఆకాష్ లేఅవుట్, కేవీఆర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

డి.పోచంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో..

దుండిగల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం డి.పోచంపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ కాలనీ, బహదూర్‌పల్లిలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు..

◆ సూరారంకాలనీ, రాజీవ్‌గృహకల్ప, తెలుగుతల్లి నగర్, 60 గజాల్లో పాటు ఇతర ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

22 నుంచి స్వాములకు అన్న సమారాధన

చింతల్: అయ్యప్ప స్వాముల దీక్ష ప్రారంభమైన నేపథ్యంలో నవంబర్ 22 నుంచి వచ్చే ఏడాది జనవరి 3వ తేదీ వరకు ధర్మశాస్త్ర సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ధర్మశాస్త్ర సేవాసమితి సభ్యులు తెలిపారు. సోమవారం ఫిల్టర్‌లోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మశాస్త్ర సేవా సమితి నిర్వాహకులు బూనేటి రవీందర్ రెడ్డి మాట్లాడారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన ప్రతి అయ్యప్పకు ఇక్కడ సమారాధనలో పాల్గొనవచ్చని తెలిపారు. చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, హరిహర క్షేత్రంలో ఈ వసతిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నం. 90596 63440, 99492 36133 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ఏఎన్ఆర్ నంది అవార్డు ప్రదానోత్సవం

కూకట్‌పల్లి: దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కళానిలయం సాంస్కృతిక సంఘం సేవా సంస్థ ఆధ్వర్యంలో కూకట్‌పల్లికి చెందిన మొలుగు హిమగిరిరావుకు వంశీ ఇంటర్నేషనల్ అధినేత డాక్టర్ వంశీ రామరాజు, ప్రఖ్యాత న్యూరోమోరోలజిస్టు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా ఏఎన్ఆర్ నంది అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హిమగిరిరావు మాట్లాడుతూ... అక్కినేని లాంటి లెజెండ్రీ పేరు మీద నంది అవార్డు అందుకోవటం పూర్వజన్మ సుకృతమన్నారు.

గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ


గర్భిణీలకు కిట్లను అందజేస్తున్న డాక్టర్ పువ్వాడ నాయన్‌రాజు, అపర్ణ

నిజాంపేట్: అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ కృషి చేస్తోందని ఆస్పత్రి ఎండీ పువ్వాడ నయన్‌రాజు అన్నారు. సోమవారం బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో నయన్‌రాజ్‌తో పాటు ఆయన సతీమణి పువ్వాడ అపర్ణ గర్భిణులకు మెడికల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మమత అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కిట్ల గర్భిణులకు ఎంతగానో దోహద పడతాయన్నారు. ముమ్ముందు సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ఉచిత క్యాంప్‌లు సైతం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ సూపరింటెండెం డాక్టర్ ప్రణీత్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ నవీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు.. సామాన్యులకు ఇబ్బందులు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కార్యాలయం పరిసరాల్లో ఎన్నికల నిబంధనలతో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు. శేరిలింగంపల్లి ఆర్ఓ కార్యాలయం వెస్ట్ జోనల్ కార్యాలయంలో ఉన్న విషయం తెలిసిందే. అదే భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో శేరిలింగంపల్లి సర్కిల్–20 కార్యాలయం ఉంది. ఆర్ఓ కార్యాలయం పక్కనే శేరిలింగంపల్లి తహసీల్దార్, ఎంఈఓ కార్యాలయాలు ఉన్నాయి. ఆర్ఓ కార్యాలయానికి వెళ్లే రోడ్డు నుంచే ఈ కార్యాలయాలకు వెళ్లాల్సి ఉంది. సర్కిల్ కార్యాలయానికి వచ్చే సామాన్యులకు మధ్యాహ్నం 3 గంటల వరకు అనుమతి లేదని 100 మీటర్ల బారికేడ్ల వద్ద నుంచే పోలీసులు తిరిగి పంపిస్తున్నారు. పలు అవసరాల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు అనుమతివ్వాలని కోరుతున్నారు.

కథక్ డ్యాన్స్ వర్క్‌షాప్


కథక్ నృత్య ముద్రలను చూపుతున్న అర్పితా బెనర్జీ



రాయదుర్గం: కథక్ నృత్య ప్రదర్శన విద్యార్థులు, అధ్యాపకులను విశేషంగా ఆకట్టుకుంది. గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని కేంద్రీయ విద్యాలయలో సోమవారం కథక్ డ్యాన్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. రూట్స్ టు రూట్స్ ఇన్ సంస్థ ద్వారా ప్రఖ్యాత కథక్ కళాకారిణి అర్పితా బెనర్జీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆమె విద్యార్థుల ముందు విభిన్న నృత్య ముద్రలను ప్రదర్శించింది. ఇందులోని ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ప్రిన్సిపల్ జితేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం మరిన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

బాలుడి అదృశ్యం


సతీశ్‌కుమార్ (ఫైల్)

దుండిగల్: ఇంటి నుంచి వెళ్లిన బాలుడు అదృశ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ గ్రామానికి చెందిన శంకర్ కుమారుడు సతీశ్ కుమార్(11) స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. కాగా ఈనెల 4వ తేదీన ఉదయం పాఠశాలకు వెళ్లిన సతీశ్ తిరిగి రాలేదు. బాలుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో తండ్రి పాఠశాలలోని ఉపాధ్యాయుడిని సంప్రదించగా తరగతి గదిలో అల్లరి చేస్తున్నాడని.. తల్లిదండ్రులను తీసుకురావాలని చెప్పానని తెలిపాడు. దీంతో భయపడిన బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కాగా అతను అన్నారం బస్సు ఎక్కి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. గతంలోనూ సతీశ్ ఇదే విధంగా ఇంటి నుంచి వెళ్లి తిరిగి వచ్చినట్లు తండ్రి దుండిగల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.